# ప్రజాసేవా?

పి.యస్. శాస్త్రి



ఒకదానివెంట ఒకటిగా నాలుగు పోలీసు లారీలు వచ్చి ఆగాయి అక్కడ. అది ఒక పెద్ద మెయిన్‌రోడ్డు. దాని ప్రక్కనే పెద్ద మైదానం. పెద్ద పెద్ద సభలు ప్రదర్శనల దగ్గర్నుంచి సర్కసులు, ఎగ్జిబిషన్లవరకూ ఆ మైదానంలోనే జరుగుతూ వుంటాయి.

చారిత్రాత్మక సంఘటనలెన్నో జరిగాయి అక్కడ. కొంతమంది తమ రక్తాన్ని, కొద్దిమంది తమ ప్రాణాల్నికూడ ఆ మైదానాని కర్పించారు. మనిషి రక్తాన్ని చూపి భయపడనివాళ్లకి ఆ మైదానం అప్పుడప్పుడూ 'సందడి'గానే కనిపిస్తుంది.

ఈ రోజక్కడ పెద్ద ఆందోళన జరగబోతోంది. అందుకే ఆ 'పోలీసు బందోబస్తు'. తుపాకులు ధరించిన పోలీసులు ఒక్కరొక్కరుగా లారీల్లోనుంచి దిగుతున్నారు. కాన్‌స్టేబిలు శివరాం కూడా తన తుపాకి సవరించుకుంటూ లారీలోనుంచి ఒక్క దూకుతో దిగాడు.

రెండు నిమిషాల్లో అందరూ దిగటం పూర్తయింది.

వెంటనే విజిల్ మ్రోగింది.

అందరూ పరుగెత్తి వరుసలవారీగా నిలబడ్డారు.

'అటెన్షన్!'

అందరూ అటెన్షన్‌లో కొచ్చారు.

శివరాం కూడ అటెన్షలో కొచ్చాడు, యాంత్రికంగా.

అతని మనస్సంతా ఎక్కడో ఆలోచిస్తోంది.

ఇన్నాళ్లకి తనొక మంచి పనిచెయ్యబోతున్నాడు. లోకం దృష్టిలో, న్యాయం దృష్టిలో అది మంచిదవునో కాదో తెలియదు, కాని తన దృష్టిలోమాత్రం అది ఒక్క మంచిపనిమాత్రమేకాదు, చాల అవసరమైన పనికూడ. ఆ పని జరగాలని తాను యెన్నాళ్లనుంచో ఉవ్విళ్లూరుతున్నాడు. ఎవరి చేతులమీదుగా జరిగినా ఫర్వాలేదని ఆశగా చూశాడు. కాని అది ఇంతవరకు జరగనే లేదు. ఇవ్వాళ తన చేతులమీదుగా జరగబోతోంది. ఆ కాస్త పనీ జరిగిపోతే ఆ తర్వాత తనకేం జరిగినా ఫర్వాలేదు ..

అసలు తనకేమీ జరక్కపోవచ్చు. ఎందుకంటే అంతపెద్ద యెత్తున అల్లరి, ఆందోళన జరుగుతున్నప్పుడు అందులో ఏపని యెవరు చేశారు, ఎవరి ప్రాణం ఎవరు తీశారు—అనేది నిర్ణయించటం కష్టం.

పోనీ ఎవరైనా తెలివిగా తనుచేసిన పని కనిపెట్టి తనని నేరస్థుడిగా నిర్ణయిస్తే—తను శిక్ష ననుభవించవలసొస్తుంది. అంతేగా! అయినా ఫర్వాలేదు. ఇప్పుడు తనేం సుఖపడుతున్నాడు గనక, అప్పుడు కష్టపడబోతున్నాననుకోటానికి. చాలీచాలని జీతం...

కాని యివ్వాళ్ల తను చేయబోతున్న పని తనకో తృప్తి నిస్తుంది. అదే తనక్కావలిసింది.

యాంత్రికంగా అందరితోబాటు 'రైట్ లెఫ్ట్' చేస్తున్నాడు శివరాం.

'ఆందోళనకారులు' కొందరు చిన్న చిన్న గుంపులుగా వచ్చి మైదానంలో చేరుకుంటున్నారు.

వాళ్లని చూస్తే జాలివేసింది శివరాంకు.

వాళ్లు తమ రెక్కల్నేగాక, ప్రాణాల్నికూడ చవగ్గా అమ్ముకోటానికి సిద్ధపడతారు.

ఐదో పదో చూబిస్తే తమ తలకాయ నరికిమ్మన్నా యిచ్చేస్తారు. పాపం! వాళ్లకి డబ్బు అంత అవసరం వుంటుంది. ఆమాటకొస్తే తన జీవితం వాళ్ల జీవితాల కంటే యేవిధంగా గొప్పదని? తనకీ పదిరూపాయలంటే చాల పెద్ద మొత్తమే! తన పెళ్లానికి జబ్బుచేసినప్పుడు మందులకని ఇరవైరూపాయలు ఖర్చు చేయ్యాలసొచ్చినప్పుడు తనూ 'హోరి బాబో!' అని గుండెలు బాదుకున్నాడు.

అయితే తను కాస్త బియ్యే దాకా చదువు

కున్నాడు...వాళ్ళు చదువుకోలేదు. ఎదటి వాడు మంచి చేస్తున్నాడో చెడు చేస్తున్నాడో తను కాస్త గ్రహించగలడు, వాళ్ళు గ్రహించలేరు . అంతే తేడా!

వాళ్ళ మానాన వాళ్ళ నొదిలేస్తే, ఏదో కూలి నాలి చేసుకుని వాళ్ళ బ్రతుకు వాళ్ళు బ్రతకగలరు. కాని ఉత్త పుణ్యానికి పదిరూపాయలు ఆశ చూపితే ..పాపం! తమ ప్రాణానికొచ్చే ముప్పుకూడ గ్రహించలేరు. ఏం చెయ్యమంటే అది చేసేస్తారు. అరవమంటే అరుస్తారు. రాళ్ళు విసరమంటే విసుర్తారు. నిప్పెట్టమంటే దేనికైనా పెడతారు. పోలీసుల చేతుల్లో దెబ్బలుతింటారు. బాష్పవాయువు ప్రయోగిస్తే తడిగుడ్డలు ముక్కు కడ్డం పెట్టుకుని నానా అవస్థ పడతారు. ఫైరింగు జరిగితే అంతమందిలో కొద్దిమందైనా— బహు కొద్దిమందైనా — 'హరీ' అని వెళ్ళిపోతారు. అంతమాత్రాన కథ ఆగిపోదు. తెల్లారి మళ్ళీ పదిరూపాయలు చూపిస్తే, మళ్ళీ మొదలు! ఆ చచ్చిపోయిన వాళ్ళ తాలూకు వాళ్ళెవరైనా వుంటే వాళ్ళు కూడ వచ్చి అందులో జేరుతారు. నిన్న జరిగిందాన్నుంచి నేర్చుకోవలసిందేదో వుందని వాళ్ళకి తోచదు. ఎలా తోస్తుంది?

వాళ్ళు చదువుకున్నవాళ్ళు కాదు. 'నాగరిక ప్రపంచం' అంటే వాళ్ళకి భయమూ, భక్తీ రెండూ వున్నాయి. ఎవరైనా వాళ్ళ మధ్యకి వెళ్ళి గడుసుగా 'మీరు వెంటనే ఫలానా పని చెయ్యండి. మీకేం భయంలేదు! నేనున్నాను. చెయ్యకపోతే మీకే నష్టం...' అంటూ నాలుగు మాటలు మాట్లాడితే, చెయ్యకపోతే యేం కొంపమునుగుతోందో అని భయపడతారు. 'మీ కిప్పటికే అన్యాయం జరిగిపోయింది. అయినా ఫర్వాలేదు నేను మీ కష్టాలు గట్టెక్కిస్తాను. రేపు మీ పనులన్నీ మానేసి నేను చెప్పినట్టు చెయ్యండి. మీరు సంపాయించే కూలికి నాలుగు రెట్లెక్కువే ఇస్తాను. ఇదిగో తలకి పదిరూపాయల చొప్పున తీసుకోండి ..' అంటూ నోట్ల కట్టలు బైటికి తీసేసరికి అపరిమితమైన భక్తి కూడ పుట్టుకొచ్చేస్తుంది. అంతే! మంత్ర ముగ్ధుల్లా, కసాయిశాలకు వెళ్ళే మేకల్లా, ఎందుకో తెలియకుండా ఎటు వెళ్ళమంటే అటువెళ్ళి ఏది చెయ్యమంటే అది చేస్తారు.

ఉపాకి దెబ్బతిని చచ్చిపోయే వేళకి కూడ అసలీ ఆందోళన దేనికోసమో, వాళ్ళకి తెలియదు.

అది వాళ్ళకనవసరం! చెప్పినా అర్థం కాదని వాళ్ళకే తెలుసు. వాళ్ళకి తెలిసిందల్లా ఇంతే: ఎవరో ఉత్తముడు. తమ పరిస్థితి బాగుపరచటానికి కంకణం కట్టుకున్నాడు. ఆయన ఉత్త పుణ్యానికి పది రూపాయలివ్వటమే అందుకు నిదర్శనం. ఆయన చెప్పినట్లు చెయ్యటం మన కర్తవ్యం. చెయ్యకపోతే మనం బాగుపడడం. పైగా ఆయనక్కోపం వస్తే రేపీపాటికి మన గుడిసెలన్నీ పీకించెయ్యగలడు. కనుక...

వాళ్ళ మనసుల చుట్టూ అంత అంధకారం అలముకుని వుంటుంది. ఎన్నాళ్ళనుంచో—తను బుద్ధెరిగిన నాటి నుంచీ— చూస్తున్నాడు. ఆ పరిస్థితి మాత్రం మారటం లేదు. వాళ్ళివ్వాళ్ళ ఒక వ్యక్తి చేతిలో కీలుబొమ్మలు; రేపు ఇంకొక వ్యక్తి చేతిలో. ఇలా చేతులు మారుతూనే వుంటారు. దానికంతెక్కడో కనిపించదు...

చిదంబరంలాంటి పలుకుబడి గల వ్యక్తులకి వీళ్ళ అవసరం ఎంతైనా వుంది. ఇంకా సరిగ్గా చెప్పాలంటే, ఇటువంటి వాళ్ళు లేకపోతే చిదంబరంలాంటి 'మహా పురుషులు' మట్టిలో కలిసిపోతారు.

కాని విచిత్రమేమిటంటే, తమనెన్నటికైనా రక్షించి పైకి తీసుకురాగలవాడు 'చిదంబరమే' అని వాళ్ళ నమ్మకం. చిదంబరం యిచ్చే ఉపన్యాసాలు విని చంకలు కొట్టుకుంటారు, వాటిలో వాగ్దానాలు తప్ప మరో వస్తువుండదు గనక.

ఎన్నిసార్లు మోసపోయినా అవి 'గాలి' వాగ్దానాలని వాళ్ళకి తోచదు, పాపం. తోచినా చిదంబరంలాంటి పెద్దమనిషి ఎదట పడి అడగలేరు, (అసలాయనగారి దర్శనమే వీళ్ళకి లభించదుగా, ముందు!) అథవా ధైర్యం చేసి ఎవరైనా అడిగినా, ఆ అడిగిన వాడినోరు శాశ్వతంగా మూయించటం చిదంబరంలాంటి వాళ్ళకి అత్యంతసులభం. . పాపం! వాళ్ళు ఆ చీకటిలో నుంచి బైటికి రావటం ఎప్పటికో!

ఏ మాటయినా వాళ్ళు నమ్మేటట్టుగా మాట్లాడడం చిదంబరానికి తెలుసు. వాళ్ళని తన బలగంగా వాడుకుంటూ ప్రభుత్వాన్ని బెదిరించడం కూడ అతనికి తెలుసు. అదే అతనికి 'పలుకుబడి'!

చిదంబరం చెబితే యెక్కడ యేపని కావాలన్నా జరిగి తీరుతుంది! వద్దంటే మానేస్తుంది కూడ!!

తన విషయంలో అలాగే జరిగింది. ఎప్పుడూ ఫస్టుమార్కులతో పాసవుతూ వస్తున్న తనకి ప్రిన్సిపాలుగారిప్పించాలనుకున్న స్కాలర్‌షిప్, చిదంబరం పుణ్యమా అని తప్పిపోయి, ఒక జల్సారాయుడికి దక్కింది.

'సారీ మిస్టర్ శివరాం! పరీక్షల్లో వచ్చిన మార్కులూ, ఆర్థిక పరిస్థితీ లెక్కలోకి తీసుకుంటే నిజంగా ఆ స్కాలర్‌షిప్ నీకే యిచ్చి వుండాల్సింది. యోగ్యతలేని యింకొక వ్యక్తి కివ్వవలసి రావటం, అది కూడ నా చేతులమీదుగా—నిజంగా నా దురదృష్టం ! ఈ పరిస్థితుల్లో మరొకడయితే ఈ ప్రిన్సిపాలు ఉద్యోగానికి రాజీనామాచేసి వుండేవాడు. ఆమాత్రం అభిమానం వుండికూడ నేను నిస్సహాయుణ్ణి!! ఇద్దరాడపిల్లల పెళ్ళిళ్ళు చేయవలసినవాణ్ణి గనక రాజీనామా చెయ్యలేకపోతున్నాను. సిగ్గు చంపుకుని కాలం వెళ్ళబుచ్చక తప్పటం లేదు...' అంటూ కన్నీరు దాచుకుని, 'పోనీలే,... శివరాం ! నీ కాలేజీ ఫీజులూ, పుస్తకాల ఖర్చులూ నేను భరిస్తాను, నువ్వు బాగా చదువుకో!' అన్నారు అప్పుడు తనకి దు.ఖం ఆగలేదు. కన్నీళ్ళు బొటాబొటా కారిపోయాయి. రెండు చేతులూ ఎత్తి దణ్ణం పెడుతూ 'వద్దు సార్ ! మీ అభిమానికి కృతజ్ఞుణ్ణి ! నాకీ చదువు చాలు. ఏదయినా ఉద్యోగం చూసుకుంటాను' అని యువతల కొచ్చేశాడు, పొర్లుకొస్తున్న దుఃఖం ఆపుకుంటూ.

ఆతర్వాత—

ఆ తర్వాతింకేముంది? ఎక్కే గుమ్మం, దిగే గుమ్మం. పేపర్నిండా 'కావలెను' ప్రకటలే! పాపం! వాళ్ళకి నిజంగా ఎవరు కావాలో ఎవరికి తెలుసు? అప్లికేషన్లూ, ట్రూ కాపీలూ, క్యారక్టరు సర్టిఫికేట్లూ, కొన్ని దస్తాలు కాగితాలు ఖర్చయ్యాయి. కొన్నివందల పోస్టలు స్టాంపులు వాడాడు. కొన్నింటికి 'రిగ్రెట్' లెటర్లు వచ్చాయి. కొన్నింటికవ్వీ రాలేదు. కొన్ని ఇంటర్వ్యూలకూడా వెళ్ళాడు కాని అవి ఇంటర్వ్యూలు కావనీ 'కన్నీటి తుడుపు'లనీ ఆ

# ప్రజా సేవా?

తర్వాతగాని తెలిసి రాలేదు. తనకొచ్చిన ఫస్టు మార్కులన్నీ ఎందు కుద్ధరించటానికీ బోధపడలేదు.

ఒకరోజున ప్రిన్సిపాల్‌గారు రహస్యంగా పిలిచి, తనకు తెలిసిన ఒక ఫ్రెండు కంపెనీలో వో వుద్యోగం ఖాళీగా వుందనీ, వెంటనే వెళ్లమనీ చెప్పి వో రికమండేషను లెటరు కూడ యిచ్చారు. వెంటనే వెళ్లాడు తను! వెళ్లి, అక్కడి మేనేజరుగారికి ప్రిన్సిపాలుగారి లెటరు అందజేసి, నమస్కరించి, ఆయన కెదురుగా కూర్చున్నాడు. అంతలోనే టెలిఫోన్ మోగింది. మేనేజరు రిసీవరు ఎత్తి 'హలో!...' అని ఆగిపోయాడు. పది సెకన్ల తర్వాత 'సారీ సార్! ఆ పోస్టు యిప్పుడే ఒకతనికిచ్చేశాను. పాపం పూర్ ఫ్యామిలీట' అని ఆగిపోయాడు మళ్లీ. అవతలి కంఠం కొంచెం గట్టిగా మాట్లాడసాగింది. కొన్ని మాటలు బాగా విన్పించాయి కూడా. '...ఆ అమ్మాయిదీ పూర్ ఫామిలీయే! భర్త నాలుగొందలు సంపాయిస్తున్నాడనుకోండి! ఏం చాలుతుందీ రోజుల్లో?' అని విని పించింది.

'పాపం! ఈ అబ్బాయి మరీ పేదవాడండీ! పైగా ఇచ్చిన ఉద్యోగం లాక్కోవటం యేం బాగుంటుంది చెప్పండి?' అని వారించసాగాడు మేనేజరు.

తనకింకా ఉద్యోగం యివ్వకుండానే యిచ్చానని వాదిస్తున్న దేవుడిలాంటి ఆయనకి మనసులోనే దణ్ణం పెట్టుకున్నాడు తను...

ఫోనులో అవతలి కంఠం మళ్లీ రెచ్చిపోసాగింది. '...మీకు ఏ మినిస్టరుచేతనయినా చెప్పించుకోవాలనుకుంటే చెప్పండి! అలాగే యేర్పాటు చేస్తాను. అంతేగాని...'

'వద్దు లెండి! నేనే మీకు మళ్లీ ఫోను చేస్తాను...తప్పకుండా! సాయంత్రంలోపల..' అని మేనేజరు ఫోను పెట్టేశాడు.

తన వంక జాలిగా చూస్తూ 'ఐయామ్ వెరీ సారీ మిస్టర్ శివరాం! మీకీ ఉద్యోగం యివ్వలేను. నన్ను క్షమించమని ప్రిన్సిపాల్ గారికి చెప్పండి' అని లేచి వెళ్లిపోయాడు.

తనకి భళ్లున ఏడుపొచ్చింది...తర్వాతెప్పుడో ప్రిన్సిపాలుగారే చెప్పారు: ఆ ఉద్యోగం తనకి రాకపోవటానికి్కారణం కూడ చిదంబరమేనని తర్వాత ఎలాగో తిప్పలుపడి యీ పోలీసు ఉద్యోగం సంపాదించాడు.

అంత కష్టపడి చదివి, అన్ని మంచి మార్కులు తెచ్చుకుని కూడ తను యీనాడు ఒట్టి పోలీసుగానే మిగిలిపోయాడు! కాని తన గొయ్యి తనే తవ్వుకున్నాడు చిదంబరం!! రేపటినుంచి చిదంబరం చరిత్ర కెక్కుతాడు!!! దేశం కాస్తయినా బాగుపడుతుంది.

డ్రిల్లు వగైరాలు ముగియటంతో ఈ లోకంలోకి వచ్చాడు శివరాం.

అందరూ తుపాకులు సవరించుకుంటూ మెల్లిగా అటూ యిటూ పచార్లు చేస్తున్నారు. కొందరక్కడక్కడా చిన్న చిన్న పిట్టగోడల మీద, కొందరు పెద్ద పెద్ద బండరాళ్ల మీద, కొందరు లారీ నీడలోనూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఒక పోలీసు జీపు వచ్చి ఆగింది. సర్కిల్ ఇన్స్పెక్టరు సబ్ ఇన్స్పెక్టర్లతో ఏదో ఒక్కక్షణం మాట్లాడి వెళ్లాడు.

మరు క్షణంలో ఒక వార్త పాక్కిపోయింది. ఆందోళనకారుల ఊరేగింపు ఇప్పుడే రాజాస్క్వేర్ దాటిందిట. రాజా స్క్వేర్‌లో రెండు బస్సులు, ఒక ప్రయివేటు కారు తగలబెట్టారుట.

ఒక ఫైరింజను అప్పుడే గంట కొట్టుకుంటూ అతివేగంగా దూసుకుపోయింది.


శివరాం ఒక చెట్టు మొదట్లో ఉన్న రాతి మీద కూర్చున్నాడు.

రోడ్డంతా పాడుబడినట్లుగా వుంది. సిటీ బస్సులు, టాక్సీలు నడవడంలేదు. ఎక్కడో ఒకటీ అరా ప్రైవేటు కార్లుమాత్రం 'ఎప్పుడు గమ్యం చేరుకుందామా' అనే ఆదుర్దాతో పారిపోతున్నాయి. దుకాణాలన్నీ మూతబడి వున్నాయి.

కాసేపట్లో ఊరేగింపు మైదానం చేరుకుంటుంది. 'ప్రజాసేవకుడు' చిదంబరం లెక్చరివ్వటం మొదలు పెడతాడు. కాసేపు ప్రశాంతంగానే సాగుతుంది. ఉన్నట్టుండి వో మూల అల్లరి బయల్దేరుతుంది. ఆ తర్వాత ఆ తర్వాత లాఠీఛార్జి...ఆ తర్వాత 'టియర్ గాస్'...ఆ తర్వాత 'వోపెన్‌ఫైర్' ఆర్డర్లు జారీ అవుతాయి. చిదంబరం బహుశః పారిపోజూస్తాడు. కాని తనక్కడుండగా ఆ పప్పులుడకవు. తన తుపాకి గుండు అతని గుండెల్లో నుంచి దూసుకుపోతుంది. అంతే! ఏం జరిగిందో ఎవరికీ సరిగా తెలియదు... ఆ తర్వాత తనకేం జరిగినా జరక్కపోయినా ఫర్వాలేదు.

తను యీ నిర్ణయానికొచ్చింది చిదంబరం తన కపకారం చేసినందుకాదు. తనకి రావలసిన స్కాలరుషిప్పూ, ఉద్యోగం రాకపోయినందుకాదు. చిదంబరం చేస్తున్న 'ప్రజాసేవ' నరికట్టటానికి.

ఒకరకంగాచెప్పాలంటే అతను చేస్తున్నది హింసవ్యాపారం.అందులో ప్రాణాలకి ప్రాముఖ్యం లేదు. ఎవరు ఏ ఆందోళన జరపాలనుకున్నా ముందు చిదంబరాన్ని కలుసుకుంటారు. ఎంత ఖర్చవుతుందో చిదంబరమే నిర్ణయిస్తాడు. చిన్న ఆందోళనకయితే యాభై వేలు, పెద్దదానికయితే లక్ష! అదీ రేటు. పెద్ద ఆందోళన ఉంటే పోలీసు ఫైరింగు



దాకా వెళ్తుంది, చిన్నదైతే జాప్యంగాయి ప్రయోగింతో ఆగిపోతుంది...తన రేటులో మూడోవంలో నాలుగోవంతో 'ఆందోళన కారు'లకు పంచిపెడతాడు. మిగిలింది తన జేబులో వేసుకుంటాడు, చచ్చిపోయిన వాళ్ల తాలూకు మనుషులకో యాభైయ్యో వందో ముట్టజెపుతాడు. ఇవిగాక చిల్లరగా, ఉద్యోగాలు వేయించటం, తీయించటం, కాంట్రాక్టులు యిప్పించటం, కాన్సిలు చేయించటం —ఇంకా యిలాంటిపనులు శతసహస్రాలు చేయిస్తూ వుంటాడు. ఉచితమైన కానుకలతో యెవరువెళ్లి అర్థిస్తే వారిది ఛాన్సు!

పైగా తను చేసే ప్రతి పనిలోనూ దేశసేవ, మానవసేవ యిమిడి వున్నాయని ప్రజల్ని నమ్మిస్తాడు. అది వీలులేనప్పుడు, అవతలి వాళ్లమీద, తనని కాదన్నవాళ్లమీద ప్రభుత్వం మీద నేరాలు మోపుతాడు గొంతు చించుకుని అరుస్తాడు. తన ఉపన్యాసం ప్రచురించని పత్రికల్ని వో 'చెయ్యి' చూస్తాడు.


ఎప్పుడో ఎందుకు ? క్రిందటి నెలలో ఈ చిదంబరమే ఒక ఆందోళం జరిపించాడు. ఆందోళనకారులు ఆ ఒక్కరోజున ఆరు బస్సులు తగలెట్టారు. ఇద్దరు ప్రయాణికుల్నీ, వో డ్రైవర్నీ కండక్టర్నీ చావగొట్టారు. (డ్రైవరు తర్వాత హాస్పిటల్లో చచ్చిపోయాడు) అడ్డువచ్చిన పోలీసుల మీద రాళ్లు విసిరారు. ఐదుగురు కానిస్టేబిల్సుకు బాగా గాయాలు తగిలాయి ఒక కానిస్టేబిలు మర్నాడే చచ్చిపోయాడు... ఇంత జరిగిన తర్వాత సర్కిల్ ఇన్స్పెక్టరు పరిస్థితి విషమించిందని గ్రహించి 'వెంటనే ఆందోళనకారులు అక్కడినుంచి వెళ్లిపోకపోతే కాల్పులు జరపవలసొస్తుం'దని హెచ్చరించాడు.. దానిమీద చిదంబరం పత్రికల్లో చేసిన ప్రకటన: 'శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న పీడిత ప్రజలపై పోలీసు దాసులు చేయిచేసుకుని తుపాకి కాల్పుల దాకా వెళ్లటం— ఇది భారత జాతికే కళంకం, మాయనిమచ్చ! దీనిని మనం సహించం! ప్రభుత్వం ఈ పోలీసు దవుర్జన్యాల నరికట్టాలి! ఈ పోలీసు గుండాలని వెంటనే డిస్మిస్ చెయ్యాలి...'

ఇలా తల్చుకున్నకొద్దీ కడుపు మండిపోతోంది ... ఎందుకీ అనవసరపు టాలోచనలూ? తను చెయ్యదల్చుకున్న పని కాస్తా చేసేస్తే తీరిపోతుంది... 'అంతే!' అనుకున్నాడు శివరాం.

ఒకసారి తన తుపాకీని ముద్దుపెట్టుకుని 'గురి తప్పకూ!' అని లాలనగా అడిగాడు. 'అలాగే' అని చెప్పటానికా తుపాకికి నోరు లేదు పాపం!

మెల్లిగా కేకలూ అరుపులూ వినిపించసాగాయి ... మరో ఐదునిమిషాల్లో చెవులు చిల్లులు పడేటట్లు వినిపించసాగాయి: 'అదో ఆందోళనకారుల ఊరేగింపు దగ్గరకొచ్చేస్తోంది. అందులో కొందరు అరుస్తూ 'నాట్యం' కూడ చేస్తున్నారు. 'పాపం! అందులో ఎవరికేం జరగబోతోందో యివ్వాళ్ల!' అనుకున్నాడు శివరాం, జాలిగా.



1970 లో ఉత్తమ రచనలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి అవార్డులు పొందిన శ్రీయుతులు పోడుకూరి జాన్సన్ (నాటకం), తిరుమల రామచంద్ర (సాహిత్యవిమర్శ), కుందుర్తి ఆంజనేయులు (కవిత), దాశరథి రంగాచార్యులు (నవల).

ఊరేగింపు మైదానంలో కొచ్చేసింది. దానివెంట మరో రెండు లారీలనిండా పోలీసులు కూడా వచ్చారు. మొత్తం నూట యాభైమంది పోలీసులు... లాఠీలు... తుపాకులు...

చిదంబరం వేదికనెక్కి ఉపన్యసించసాగాడు. 'సోదరులారా! ఇది మామూలు సమావేశం కాదు. అనవసర ప్రసంగాలకిది సమయం కాదు. మనల్ని మనమే రక్షించుకోవలసిన దుర్గతి ఏర్పడింది. మనల్నెవరోవచ్చి రక్షిస్తా రనుకోవటం కేవలం తెలివితక్కువ......'

## ప్రజా సేవా?

సాధారణంగా చిదంబరం యిలా ఆందోళన జరిగే సమయాల్లో బైటకివచ్చి ఉపన్యసించడు. బహుశః తనకేమైనా కీడుజరిగితే రేపటినుంచి 'దేశసేవ' కరువైపోతుందని భయమేమో!

పోలీసులందరూ మైదానంచుట్టూ కీలక స్థానాల్లో సర్దుకున్నారు. వేదికకు వీలైనంత దగ్గర్లో వుండటానికి ప్రయత్నించాడు. శివరాం.



1970 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి విశిష్టసభ్యత్వంతో గౌరవించిన శ్రీయుతులు త్రిపురారిభట్ల వీరరాఘవస్వామి, డాక్టర్ నేలటూరి వెంకటరమణయ్య, దువ్వూరి వెంకటరమణశాస్త్రి, వానమామలై వరదాచార్యులు.

ఉపన్యాసం ధాటీగా సాగిపోతోంది.

'...పుణ్యభూమి అయిన ఈ భారత దేశంలోనే ప్రాణానికి విలువలేకుండా పోయింది. ప్రజల బ్రతుకులన్నీ కంపేనే—మ విధంగా తయారయ్యాయి. నోరుతెరిచిన మన కష్టాలు చెప్పుకునేందుక్కూడ వీలులేకుండా పోయింది. అదుగో చూడండి! అప్పుడే మన చుట్టూ ఎన్ని తుపాకులు చేరాయో! అంటే మనం నిజం మాట్లాడుకోవటం కూడ నేరమేనన్న మాట! ఫర్వాలేదు. మనం తుపాకుల్నిచూసి బెదిరిపోనక్కర్లేదు. ఆరోజు లెప్పుడో వెళ్ళిపోయాయి. శాంతియుతంగానే మన మీ తుపాకుల నెదుర్కొందాం. అహింస తోనే జయిద్దాం...'

అప్పుడే మైదానానికి చివరఅల్లరి బయల్దేరింది, పోలీసులమీద రాళ్ళవర్షం కురుస్తోంది. తప్పించుకోటానికి వాళ్ళు చేసిన ప్రయత్నం విఫలమైంది కాబోలు, లాఠీఛార్జి మొదలుపెట్టారు.

చిదంబరం తన ఉపన్యాసం ఆపలేదు. 'సోదరులారా! అన్యాయాన్ని దౌర్జన్యాన్ని శాంతియుతంగానే యెదుర్కొంది. మనం యింతకాలంగా అహింసనే మన ఆయుధంగా వాడుకుంటూ వస్తున్నాం. ఇప్పుడునూ అహింసతోనే యెదుర్కొందాం...'

ఇంతలో రోడ్డుమీదుగా వెళ్ళుతున్న ఒక పోలీసు లారీకి నిప్పెట్టారెవరో. నాలుగువైపులా తగలడి పోతోందా లారీ. కొంతమంది పోలీసు లటు పరుగెత్తి ఆర్పటానికి ప్రయత్నం చేస్తున్నారు. శివరాం మాత్రం తన స్థానాన్నుంచి కదల్లేదు.

ఉపన్యాసం కొనసాగుతోంది. 'సోదరులారా! పైన భగవంతుడున్నాడు. మనపై జరిగిన దుర్మార్గానికి భగవంతుడే ప్రతీకారం చేశాడు. అటు చూడండి దహనకాండ!... కనక మనకేం భయం లేదు. మనం చేస్తున్నది యే విధంగానూ తప్పు కాదు; నేరం కాదు...'

రోడ్డు మీద జనం మూగారు. ఇంతలో లాఠీ పుచ్చుకున్న పోలీసులపై నాలుగైదు 'మాలటోవ్ కాక్ టెయిల్సు' పడ్డాయి. వెంటనే అక్కడ లాఠీచార్జి ప్రారంభమయింది. లాఠీచార్జి చేస్తున్న పోలీసులపై రాళ్ళవానకూడ ప్రారంభమైంది. అరుపులు, కేకలు మిన్నుముట్టుతున్నాయి.

పాకాన పడుతోంది అనుకున్నాడు శివరాం

మనసులో. 'త్వరగా ఫైరింగు ఆర్డరిస్తే బాగుణ్ను' అని కూడ అనుకున్నాడు. కాని యింత జరుగుతున్నా చిదంబరం పారి పోకుండా యింకా ఉపన్యాసం కొనసాగించ టమే ఆశ్చర్యంగా వుంది. 'సరే! అదీ నా అదృష్టమే' అనుకున్నాడు శివరాం.

చిదంబరం 'శాంతి', 'సహనం' లాంటి పెద్ద పెద్ద పదాలు ధారాళంగా వాడు తున్నాడు తన ఉపన్యాసంలో.

లాటీచార్జి చేస్తున్న పోలీసుల ప్రక్కగా ఒక చేతిబాంబు పడి ప్రేలింది. అనుకోని యీ పరిణామానికి కొంచెం అదిరిపడింది పోలీసు బలగం.

ఒక స్క్వాడు బాష్పవాయు ప్రయోగానికి సిద్ధమైంది.

ఇద్దరు ఇన్స్పెక్టర్లు కొంతమంది కాన్ స్టేబిల్సుతో చిదంబరం ఉపన్యాసం యిస్తున్న వేదిక వైపు నడవసాగారు, బహుశ: అరెస్టు చెయ్యడానికి. కాని ఆందోళనకారులు వేదికను చుట్టుముట్టారు పోలీసులు చిదంబరం దగ్గరకు వెళ్లటానికి వీల్లేకుండా. అక్కడ మళ్లీ లాఠీచార్జి అవసరమైంది.

ఉపన్యాసం ఆపి వెంటనే పట్టుబడిపోక పోతే కాల్పులు జరపవలసి వుంటుందని ఒక సబ్ ఇన్స్పెక్టరు పోలీసు మైక్ ద్వారా ప్రకటించాడు రోడ్డు మీదనుంచి.

'అమ్మయ్య! దగ్గర కొస్తోంది' అని లోలోపల సంతోషపడి తన రైఫిలు సిద్ధంగా వుందో లేదో వో సారి చూసుకున్నాడు శివరాం.

తన గురి తప్పకుండా వుండేందుకు మంచి యాంగిల్ కూడ చూసుకున్నాడు. ఈలోగా తనకీ చిదంబరానికీ మధ్య జనం అడ్డువస్తే తన తుపాకి గుండుకెలా దారిచూపించాలో కూడ ఆలోచిస్తున్నాడు.

రోడ్డుమీద జేరిన గుంపుపై బాష్ప వాయు ప్రయోగం జరిగింది. వెంటనే ఆ గుంపంతా వచ్చి మైదానంలో వున్న జనంతో కలిసి పోయింది. జనమందరూ చెల్లా చెదురైపోయారు.

ఈలోగా చిదంబరం పారిపోతాడేమోనని శివరాం భయపడ్డాడు. జనాన్ని అదుపులో పెట్టడానికా అన్నట్లు కొంచెం అటూ యిటూ కదుల్తూ హంగు చెయ్యటం మొద లెట్టాడు. కాని చిదంబరం వేపు వోకన్ను వేసే వుంచాడు.

కనిపించిన పోలీసుమీద రాళ్ళు వెయ్యటం మొదలెట్టారు జనం. తనకో నాలుగ్గజాల దూరంలో వున్న వో కానిస్టేబిలు మొహాన వో రాయి బలంగా తగిలి రక్తం చిమ్మింది.

ఇంకా ఫైరింగ్ ఆర్డర్సు రాలేదని మధన పడసాగాడు శివరాం.

వో రాయి వచ్చి తన కుడిచేతి బొటన వ్రేలి మీత తగిలింది. 'అబ్బా!' అను కున్నాడు. 'ఇంత నొప్పితో తుపాకి పేల్చ గలనా' అని సందేహం వచ్చిందతనికి. 'ఫర్వా లేదు! అవసరమైతే ఎడం చేత్తో పేలు స్తాను' అనుకున్నాడు.

రోడ్డుమీద వరసగా రెండు బాంబులు పేలాయి.

చిదంబరం యేం మాట్లాడుతున్నాడో యెవరికీ వినిపించటంలేదు. మైక్ చెడి పోయినట్లుంది. దానికి తోడు అరుపులు, కేకలు, బూతులు...

'అల్లరి ఆపకపోతే కాల్పులు జరుపవలసి వస్తుం'దని మరోసారి హెచ్చరించటం జరిగింది.

అల్లరి మాత్రం ఆగలేదు.

చెల్లాచెదురుగా పరుగెత్తుతున్నారు జనం.

'ఫైర్' అనగానే ప్రేల్చటానికి సిద్ధంగా వున్నాడు శివరాం. అధికారులదే




# స్వర్గీయ స్థానం నరసింహారావు

ఇటీవల స్థానం అస్తమయంతో అలనాటి ఆంధ్రనాటక రంగంలో మహనీయనటులొకరు జాతి జీవితరంగంనుండి నిష్క్రమించారు. 1919 నించి నాలుగు దశాబ్దాలపాటు ఆయన ఆంధ్ర నాటక రంగానికంతటికీ నటకావతంసులై అశేష ప్రజానీకం మన్ననలందుకున్నారు.

స్థానం నటన నైపుణి అనన్యసాధారణమయినది. ఆయన మన నాటకరంగం మీద అడుగుపెట్టిన సమయానికి స్త్రీలు అంతగా రంగం మీదికి వచ్చేవారుకాదు. అనాడు పురుషులే ఎక్కువగా స్త్రీ పాత్రలు ధరించేవారు.

సామాన్యంగా చూసినప్పుడు స్థానం అంతటి అందగాడని అనిపించేదికాదు. కాని ఆయన స్త్రీ వేషంలో రంగస్థలం మీద నిలబడగానే, అంతటి అందగత్తె వేరెవ్వరు లేరని మహోత్కర్షం కలిగేది. స్థానం ప్రతి కదలికలోను, హావభావాలవిన్యాసాలలోను, పాటలలోను, మాటలలోను అపూర్వమయిన లాలిత్యం తొణికిసలాడేది! ఎంతెంతటి నటీమణులకయినా, అంతటి అందము, ఒయ్యారము ఒదుగు, సౌకుమార్యము అలవడగలవా? అని విభ్రాంతి కలిగేది! ఆ రోజులలో స్థానం పేరు చెబితేనే చాలు! జనం తండోపతండాలుగా వేలం వెర్రిగా విరుచుకుపడి ఆయన నటన నైపుణి సందర్శనం కోసం తహతహలాడేవారు.



శ్రీ కృష్ణతులాభారంలో సత్యభామగా, సత్యహరిశ్చంద్రలో చంద్రమతిగా, శ్రీ కృష్ణలీలలలో యశోదగా, రోషనారగా, చిత్రాంగిగా, మధురవాణిగా — ఇలాగ అనేక పౌరాణిక చారిత్రిక సాంఘికనాటకాలలో స్థానం ప్రతిభ అనేక విధాలుగా జాజ్వల్యమానంగా రాణించింది. విచిత్ర వైవిధ్యంతో ప్రేక్షకుల నుర్రూతలూగించింది.

ముఖ్యంగా రాజసం తొణికిసలాడుతున్న, వారి స్వభావోన్మీలనంలో స్థానం విశేషించి అద్వితీయులు అనిపించుకున్నారు. మధురవాణిగా రంగస్థలం మీదికి అవతరించినప్పుడు కన్యాశుల్కంలోని మధురవాణి అచ్చంగా దిగి వచ్చిందా అనిపించేది! ఆ నాటకంలో ఒకచోట ఎడతెగని మధురవాణి నవ్వు చాలా అత్యద్భుతమయినది! స్థానం ఆ నవ్వు అలాగే చిలకరిస్తూంటే చూసినవారు, విన్నవారు అది ఎన్నటికీ మరచిపోలేరు. అది అంతరాంతరాలలో అలాగే మారుమ్రోగుతూంటుంది. అపూర్వమయిన లాలిత్యంతో స్థానం పాటపాడే తీరు కూడా అటువంటిదే! ఆయన పాటలనాడు ప్రతి శ్రోత హృదయంలోను పారవశ్యం కలిగించి మైమరిపించాయి!

నానాటికి సినిమా బాగా అల్లుకుపోయిన కొద్దీ, క్రమక్రమంగా అనాటి నాటకాలతో పాటు అలనాటి మహనీయ రంగస్థల నటులొకరొక్కరే మరుగునపడిపోయారు.

కాని, ఆంధ్ర నాటక రంగం చరిత్రలోనే కాక ఆంధ్రజాతి అంతర్యంలో కూడా స్థానం వారి స్థానం మహనీయమయినది! అజరామరమయినది! అమృత మధురమూర్తి ఆ నటకావతంసుని కిదే నా జోహారు!

— పి. గణపతిశాస్త్రి

## ప్రజా సేవా?

ఆలస్యం!

వెనక నించి ఒక పెద్దరాయి వచ్చి తగిలింది; అదృష్టవశాత్తూ తలకి దెబ్బ తగల్లేదు. టోపీ మాత్రం కింద పడింది.

వెనక్కి తిరిగి చూశాడు. మరో రెండు రాళ్ళు తనని దూసుకుపోయాయి. టోపీ తీసుకుని తన తుపాకి గురిపెడుతూ రాళ్ళు వేసిన వాళ్ళమీదకి చూశాడు. వాళ్ళు పారిపోయారు. 'వెధవలు!' అనుకుని, మళ్ళీ, 'ఛ ఛ! వాళ్ళదేం తప్పులేదు. వాళ్ళు చిదంబరం చేతిలో కీలుబొమ్మలు!' అనుకుని యిటు తిరిగాడు.

ఇంకా ఫైరింగు ఆర్డర్సు రాలేదు. ప్రతి దొక్కుకోలేక పోయాడు;

ఇంకోరాయివచ్చి తలకంటుకుని తగిలింది. కళ్ళు మూసుకున్నాడు; రక్తంకారిపోతోంది ...

'ఫర్వాలేదు!' ఇలాంటివెన్ని సంతోషంతో సహిస్తాను. కాని ఆ రాక్షసుడు చిదంబరం మాత్రం బ్రతకటానికి వీల్లేదు' అనుకున్నాడు.

'ఫైరింగు ఆర్డర్సు వచ్చేలోగా నా రెండో కన్నుకూడ పోతుందేమో! ఆర్డర్సు లేకపోయినాసరే నా పనినేను తీరుస్తాను' అంటూ తుపాకి వేదికవైపు గురిపెట్టి అతికష్టంతో ఓ కన్ను తెరిచాడు.

చిదంబరం అరెస్టవుతున్నాడు!

'ఛ, అవకాశం జారిపోయింది. ఇహ ఫైరింగు ఆర్డర్సు రావు ... చిదంబరం లాంటివాణ్ణి అరెస్టు చేసినంతమాత్రాన, దేశానికీ ప్రజలకీ యేమీ మేలుజరగదు. ఇవ్వాళ అరెస్టయినా రేపు మళ్ళీ తెల్లారకుండానే బైటికి రాగలడు. అప్పుడు అతని పరువు మరి కాస్త పెరుగుతుంది. దేశాన్నీ, ప్రజల్నీ ఇంకాస్త అధోగతిపాలు చెయ్యగలడు... నా నిర్ణయం సరిఅయినదే! నే ననుకున్నది చేసి తీరతాను. న్యాయం దృష్టిలో నేను నేరస్థుణ్ణయితే, న్యాయం నా ప్రాణాలు తీసుకుంటుంది. అక్కర్లేదు. నేనే సంతోషంగా అర్పిస్తాను. నేనూ ప్రజలకి సేవచేసినవాణ్ణే అవుతాను. అదే నాకు తృప్తి...' అనుకుని ట్రిగ్గరుమీద వేలు వేశాడు.

ఒక చేతిబాంబు ఎక్కడినుంచోవచ్చి తల మీద పేలింది ... కుప్పగా కూలిపోయాడు శివరాం. ●